తండాల్లో గుప్పమంటున్న గుడుంబా

తండాలో తయారు చేస్తున్న గుడుంబా

- బెల్టు షాపులు, కిరాణా దుకాణాల్లో విక్రయాలు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

చెన్నారావుపేట, జూన్ 29: అభివృద్ధికి మారుపేరుగా ఉన్న తండాలు గుడుంబా తయారీ కేంద్రాలుగా మారుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాలు, తండాల్లో కనుమరుగైన గుడుంబా మళ్లీ గుప్పుమంటున్నది. మండలంలోని తండాల్లో యథేచ్ఛగా గుడుంబా తయారు చేస్తూ పరిసర ప్రాంతాల్లో స్వేచ్ఛగా విక్రయిస్తున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని పత్తినాయక్‌తండా, దుబ్బతండా, మంగళ్ తండా, బాపునగర్ తండాలో నల్లబెల్లంతో గుడుంబా తయారు చేసి పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా విక్రయిస్తున్నారు. అంతేకాకుండా పల్లెల్లోని బెల్టు షాపులు, కిరాణా దుకాణాల్లో బహిరంగంగానే అమ్ముతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు బెల్లం, పట్టిక అమ్మకాలను నిషేధించి నిరంతరం పర్యవేక్షిస్తున్నా గ్రామాల్లో గుడుంబా ఎలా తయారవుతున్నదని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. గ్రామాల్లో తయారవుతున్న గుడుంబా కుటుంబాలను విచ్ఛిన్నం చేయకముందే అధికారులు స్పందించి తయారీ కేంద్రాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

పౌష్టికాహారంతోనే పిల్లల్లో ఎదుగుదల

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యవతి

రాయపర్తిలో తల్లులకు సూచనలు చేస్తున్న సూపర్‌వైజర్

రాయపర్తి, జూన్ 29: అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా వినియోగించుకోవడం వల్ల పిల్లల్లో సరైన ఎదుగుదల సాధ్యమవుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యవతి అన్నారు. మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదైన పిల్లల శారీరక ఎదుగుదల, బరువు, ఎత్తులను కొలుస్తూ టీచర్లకు సూచనలు చేశారు. గర్భిణులు తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల సేవలను వియోగించుకోవాలని సూచించారు. బాలామృతం, పాలు, కోడిగుడ్లు, పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వయస్సుకు తగిన శారీరక ఎదుగుదల లేని పిల్లల తల్లిదండ్రులకు ఆమె సూచనలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వీద చంద్రకళ, ఆకారపు శశిరేఖ, అయిత కృష్ణవేణి, విజయారాణి, గారె కవిత, గుగులోత్ విజయ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు అగు కుమ్మరికుంట్ల లక్ష్మి, భర్త: మార్కండేయ, నివాసం: ఇ.నెం.11-19-140, కాశీబుగ్గ, వరంగల్ గారు తెలియపరచునది ఏమనగా, నేను అనగా కుమ్మరికుంట్ల లక్ష్మి కొనుగోలు చేసిన దస్తావేజు నెం. 1296/2011 మరియు నాయొక్క భర్తద్వారా దానదస్తావేజు రిజిస్ట్రేషన్ చేసుకున్న నా కుమారులు 1) కుమ్మరికుంట్ల గోపి యొక్క దానదస్తావేజు నెంబర్ 591/2009 మరియు 2) కుమ్మరికుంట్ల వేణు యొక్క దాన దస్తావేజు నెం. 590/ 2009 గల దస్తావేజులు సబ్-రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకున్న దస్తావేజులు మా ఇంటిలో తనాబిలో పెట్టిన పై దస్తావేజులన్ని చెదలు పట్టినాయి. అని తెలియపరచున్నాను. మరియు మేము ఇట్టి దస్తావేజుల ద్వారా ఎవరికి అమ్మలేదనియు, కుదువబెట్టలేదనియు మరియు ఎక్కడ పోగొట్టుకోలేదని తెలిపరచు చున్నాను. కావున ఇట్టి దస్తావేజులన్నియు చెదలు పట్టి ఖరాబు అయినదని తెలుపుటకు ఈ ప్రకటన ఇవ్వనైనది.
తేది.: 30-06-2024
(నా క్లయింట్ కోరికపై జారీ చేయనైనది.)
సం/- **సంభారి ప్రభాకర్** న్యాయవాది
ఇ.నెం. 11-19-15/ఎ, బాపూజీ వీధి, కాశీబుగ్గ, వరంగల్. సెల్ : 9963289033

నేడు కో ఆపరేటివ్ బ్యాంకు మహాజన సభ

కాశీబుగ్గ, జూన్ 29: వరంగల్ దేశాయిపేటరోడ్డులోని కేఆర్ గార్డెన్స్‌లో ఆదివారం వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ వాటాదారుల మహాజన సమావేశం నిర్వహించనున్నట్లు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీపురావు తెలిపారు. శనివారం కాశీబుగ్గలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంక్ 2023-24 వార్షిక నివేదిక పరిశీలన ఆమోదం, ఆడిట్ నివేదిక, ఆర్థిక పట్టికల పరిశీలన ఆమోదం ఉంటుందని తెలిపారు. అలాగే, ఆదాయ వ్యయాల పరిశీలన బడ్జెట్ అంచనా, బ్యాంక్ రిజిస్టర్డ్ బైలాలోని నెంబర్-2నకు సవరణ, బ్యాంక్ వివిధ నిల్వలను తిరిగి రాసిన పద్దుల పరిశీలన ఆమోదం ఉంటుందని వెల్లడించారు. వాటాదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

రేపు గవిచర్ల మోడల్‌స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు

సంగెం, జూన్ 29: గవిచర్ల మోడల్‌స్కూల్‌లో సోమవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ముజుబుర్ రహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. 6, 7, 9, 10వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లలో అడ్మిషన్లు పొందేందుకు జూలై 1న ఉదయం 10 గంటలకు పాఠశాలలో హాజరు కావాలని కోరారు. మండలంలోని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ నరేశ్

వరంగల్ రైల్వేస్టేషన్‌లో దొంగ అరెస్టు

ఖిలావరంగల్, జూన్ 29: రైళ్లలో ప్రయాణికుల బంగారు ఆభరణాలను చోరీ చేస్తున్న దొంగను వరంగల్ జీఆర్పీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. జీఆర్పీ సీఐ నరేశ్ కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం చిరునోముల గ్రామానికి చెందిన ఓరుగు అశోక్(24) వరంగల్ రైల్వేస్టేషన్‌లో శనివారం అనుమానాస్పదంగా తిరుగుతున్నాడు. అదుపులోకి తీసుకొని విచారించగా అతడి వద్ద బంగారు మంగళ సూత్రం లభించింది. వివరాలు అడుగగా ఇటీవల పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైలులో ఓ మహిళ మెడలో నుంచి అపహరించినట్లు ఒప్పుకున్నాడు. దీంతో అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిటన్లు సీఐ వెల్లడించారు.

సైకోను బంధించిన ప్రజలు

పుప్పాలగుట్టలో శుక్రవారం రాత్రి బీహార్‌కు చెందిన ఓ సైకో టవల్ కట్టుకొని హల్‌చల్ చేశాడు. ప్రహరీ పైనుంచి ఓ ఇంటిలోకి దూకి తలుపులు పగుల గొడుతూ భయానక వాతావరణాన్ని సృష్టించాడు. దొంగగా భావించి అతడిని స్థానికులు కట్టివేసి దేహశుద్ధి చేశారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అతడిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. కాగా, సైకో అర్ధరాత్రి చేసిన హంగామా సీసీ కెమోరాల్లో రికార్డు అయిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ప్రమాదకరంగా హాస్టల్ భవనం

ఆందోళనలో విద్యార్థులు

పెచ్చులూడుతున్న హాస్టల్ భవనం పైకప్పు

నల్లబెల్లి, జూన్ 29: మండలంకేంద్రంలోని బీసీ హాస్టల్ భవనం ప్రమాదకరంగా మారిందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవనం పైకప్పు నిత్యం పెచ్చులూడుతోంది. మరుగుదొడ్లు నిరూపయోగంగా మారాయి. వేసవి సెలవుల్లో దుండగులు గదుల్లో సెల్ఫ్‌లను ధ్వంసం చేశారు. కిటికీలు, తలుపులను అపహరించారు. డైనింగ్ హాల్ అధ్వానంగా మారింది. పంట పొలాల సమీపంలో హాస్టల్ ఉండడంతో క్రిమికీటకాలకు ఆవాసంగా మారింది. ఇంత అధ్వానంగా ఉన్న భవనం మరమ్మతుల కోసం కలెక్టర్ రూ. 2 లక్షలు మంజూరు చేశారు. అయితే, అధికారులు తమను ఇదే భవనంలో ఉంచే ప్రయత్నం చేస్తున్నారని విద్యార్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను ఖాళీగా ఉన్న ఎస్సీ హాస్టల్ భవనంలోకి తరలించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నల్లబెల్లిలో శిథిలావస్థలో ఉన్న బీసీ హాస్టల్ భవనం

కిటికీలను ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు

హాస్టల్ గదుల్లో ధ్వంసమైన సెల్ఫ్‌లు

కోటలో నిర్మాణాల శైలిని వివరిస్తున్న సూర్యకిరణ్

కోటను సందర్శించిన శ్రీలంక మీడియా ప్రతినిధులు

ఖిలావరంగల్, జూన్ 29: చారిత్రక నేపథ్యం కలిగిన ఓరుగల్లు కోటను శనివారం శ్రీలంక దేశానికి చెందిన మీడియా ప్రతినిధులు, జర్నలిస్టులు సందర్శించారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న వీరు కాకతీయుల రాజధాని అయిన చారిత్రక ఖిల్లాలో పర్యటించారు. కీర్తితోరణాల ప్రాంగణంలోని కాకతీయుల చారిత్రక కట్టడాలు, నిర్మాణాల గురించి అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్యకిరణ్ వివరించారు. చరిత్రతోపాటు శిల్ప కళానైపుణ్యాల విశిష్టతను చెప్పారు. వీరి వెంట ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీఐటీ ఫ్యాకల్టీ డాక్టర్ కే సురేశ్ కుమార్, ఎం.కుమారస్వామి, రవి, రాకేశ్, శరత్ ఉన్నారు.

కొడారి రవికి తెలంగాణ ఉద్యమయోధుడు అవార్డు

కాశీబుగ్గ, జూన్ 29: వరంగల్ 20వ డివిజన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొడారి రవికి తెలంగాణ ఉద్యమయోధుడు అవార్డును బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఈగ మల్లేశం చేతులమీదుగా ప్రదానం చేశారు. శనివారం నగరంలో సకల కళా సాంస్కృతిక మండలి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉద్యమకారుల పోరాటం మరువలేమన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ లింగాల ఇమ్మానియల్, కో కన్వీనర్ పోలెపాక యదగిరి ప్రసాద్, వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం సుధాకర్ పాల్గొన్నారు.

కొడారి రవికి అవార్డు అందజేస్తున్న మల్లేశం

సబ్ పోస్ట్‌మాస్టర్‌పై దాడి

చెన్నారావుపేట, జూన్ 29: సబ్ పోస్ట్‌మాస్టర్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన మండలకేంద్రంలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన పర్శ రాజ్‌కుమార్ చెన్నారావుపేట సబ్‌పోస్ట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడు. గతంలో ఈ పోస్టాఫీస్‌లో ప్యాకర్‌గా పని చేసిన వడ్లకొండ రాజ్‌కుమార్ శుక్రవారం మద్యం తాగి పోస్టాఫీస్‌కు వచ్చి పర్శ రాజ్‌కుమార్‌ను దూషించాడు. కార్యాలయంలో రికార్డులు, కంప్యూటర్, ప్రింటర్లను ధ్వంసం చేశాడు. సబ్ పోస్ట్‌మాస్టర్ ఫిర్యాదు మేరకు వడ్లకొండ రాజ్‌కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు.

ఎల్లమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ధర్మారెడ్డి

మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ

గీసుగొండ, జూన్ 29: వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలోని గట్టి కొప్పుల ఎల్లమ్మ, వసంతాపురం గ్రామానికి చెందిన రాపల్లి సత్యమ్మ వివిధ కారణాలతో మృతి చెందారు. వారి కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట కార్పొరేటర్ గద్దె బాబు, నాయకులు సుంకరి శివకుమార్, గోలి రాజయ్య, బాబురావు, పిట్టల రాజు, తరిగాల ప్రసాద్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

RENT/ LEASE

★కమర్షియల్ బిల్డింగ్ Rent/ Lease కు ఇవ్వబడును. హనుమకొండలోని అలాంకర్ జంక్షన్ శరత్ హాస్పిటల్ లేన్‌లో HP Gas ప్రక్కన G+4, Each Flore 1550 Sq.Ft with కమర్షియల్ లిఫ్ట్. సంప్ర: 9440505062.
NTW-00

WANTED TEACHERS

★Wanted Teachers to teach 3rd to 6th Classes Social and 4th to 8th Classes Computers. VIGNAN HIGH SCHOOL, Dharmaram, Cell: 9441997597, 8341599333.
NTW-6504

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర॥ 6281476205, 9440325526
KMM_11679

WANTED

★Wanted Pharmacy Manager, Pharmacists, HR Manager (with Hosp Exp), PRE, Front Office Executives, Financial counsellor, Floor Manager, Nursing staff, (GNM B.sc Nur) for a reputed Hospital. Cont.: 7337313271, 9949499959.
NTW-14482

★Corel Draw, Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639

CHANGE OF NAME

★I, SHARMIN SHAMSHUDDIN DHANANI, R/o. 8-9-183, Polavari street, Sadashiva Nilayam, Warangal, Telangana. Changed My Name as SHARMIN DHANANI.
NT-327672

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565


చెన్నారావుపేట ఎంపీడీవోను సన్మానిస్తున్న అధికారులు

నర్సంపేటరూరల్: సురేందర్ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి

ఉద్యోగ విరమణ పొందిన వారికి సన్మానం

చెన్నారావుపేట, జూన్ 29: ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని పలువురు వక్తలు అన్నారు. ఎంపీడీవో గోవిందరావు ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం మండల పరిషత్ అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోవిందరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఆయన మండలానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీ అధికారులు పవన్‌కుమార్, ఉదయ్ భాస్కర్, ఎంపీపీ, జడ్పీటీసీ పత్తినాయక్, ఎంపీవో శ్రీధర్‌రాజు, సూపరింటెండెంట్ దయాకర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉద్యోగ జీవితంలో విరమణ తప్పనిసరి

నర్సంపేట రూరల్: ప్రతి ఉద్యోగి జీవితంలో విరమణ తప్పదని మాదన్నపేట ఎంపీటీసీ ఊడ్గుల రాంబాబు గౌడ్, మాజీ సర్పంచ్ మొలుగూరి చంద్రమౌళి అన్నారు. మాదన్నపేట జడ్పీహెచ్ఎస్‌లో హిందీ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న బుట్టి సురేందర్ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆలూరి రాంచంద్ర, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుశీల, పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, సాంబయ్య, ఉపాధ్యాయులు అర్చన, సుధావాణి, అశోక్, వెంకన్న, విశాల, కృష్ణ, కవిత, సంతోష్, సీఆర్పీ దూపటి చంద్రమౌళి పాల్గొన్నారు.

ఉషాభాస్కర్‌కు ప్రశంసాపత్రం ఇస్తున్న వైద్యులు

55వ సారి రక్తదానం

కాశీబుగ్గ, జూన్ 29: వరంగల్‌లోని ఎనుమాముల ప్రాంతానికి చెందిన సేవా స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్ 55వ సారి రక్తదానం చేశారు. శనివారం ఎంజీఎం దవాఖానలోని రక్తనిధి కేంద్రంలో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారి ప్రాణాలు నిలుస్తాయన్నారు. తాను మూడు నెలలకోసారి రక్తదానం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే, సేవా స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన బ్లడ్ డోనర్స్ వాట్సాప్ గ్రూప్ ద్వారా రక్తదానం చేయిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎంజీఎం బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశాదేవి, ఆర్ఎంవో డాక్టర్ అప్పాల ప్రసాద్ ఉషాభాస్కర్‌కు ప్రశంసాపత్రం అందించారు. కార్యక్రమంలో బ్లడ్‌బ్యాంక్ స్టాఫ్‌నర్స్ అరుణ, టెక్నీషియన్లు ప్రతిమ, శ్రీధర్, శ్రీనివాస్, రాజు, వీరన్న పాల్గొన్నారు.

అభ్యుదయ రైతులకు సన్మానం

కాశీబుగ్గ, జూన్ 29: అభ్యుదయ రైతుల సేవలు మరువలేనివని గ్రోమోర్ కంపెనీ జోనల్ మేనేజర్ రాజేశ్ అన్నారు. నగరంలో శనివారం అభ్యుదయ రైతుల ఆత్మీయ సమ్మేళనాన్ని గ్రోమోర్ సేల్స్ ఏజీఎం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఆధునిక వ్యవసాయంపై వివరించారు. అనంతరం కొత్త ప్రొడక్ట్‌ను రైతుల సమక్షంలో ఆవిష్కరించారు. అభ్యుదయ రైతులను సన్మానించారు.

రైతులను సన్మానిస్తున్న ప్రతినిధులు

వర్షం.. అన్నదాతల హర్షం

- నర్సంపేటలో భారీ వర్షం
- సాగు పనుల్లో రైతుల నిమగ్నం

నర్సంపేటలో కురుస్తున్న వర్షం

నర్సంపేట, జూన్ 29: నర్సంపేట పట్టణంలో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. వానకాలం సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి పెద్దగా వర్షాలు పడలేదు. ఈసారి రైతులు వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. సీజన్ ప్రారంభం కావడంతో పెద్దగా వర్షాలు పడకపోయినా మక్కజొన్న, పత్తి, పసుపు, పెసరు, కంది సాగు చేశారు. అవి మొలకెత్తకపోవడంతో రెండోసారి విత్తనాలను కొనుగోలు చేయాల్సిన వచ్చింది. ఇప్పటివరకు రైతులు వరి నార్లు కూడా పోయలేదు. దుక్కులు దున్ని సిద్ధం చేసుకున్న రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం సాయంత్రం వరకు వర్షం పడడంతో రైతులు బుదర దుక్కులు దున్ని వరి నార్లు పోసే పనుల్లో నిమగ్నమయ్యారు. భారీ వర్షంతో పాకాల వాగులోనూ నీరు ప్రవహిస్తున్నది. పట్టణంలోని ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.

పుప్పాలగుట్టలో పైపులకు లీకేజీలు

నల్లా పైపులు లీకై వృథాగా పోతున్న తాగునీరు

ఖిలావరంగల్, జూన్ 29: కొన్ని ప్రాంతాల్లో తాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. మరికొన్ని ప్రాంతాల్లో పైపుల లీకేజీలతో నీరంతా వృథాగా పోతున్నది. అధికారుల పర్యవేక్షణ లోపంతో గ్రేటర్ వరంగల్ 35, 36 డివిజన్లలోని శివనగర్, పుప్పాలగుట్ట ప్రాంతాల ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతంత మాత్రంగా వచ్చే తాగునీరు పైపుల లీకేజీల వల్ల వృథాగా పోతున్నది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల తాగునీటి పైపులు పగిలిపోతున్నట్లు స్థానికులు తెలిపారు. మరమ్మతులు చేపట్టి తాగునీటిని సక్రమంగా సరఫరా చేయాలని ప్రజాప్రతినిధులు, ప్రజలు పలుమార్లు అధికారులను కలిసి విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. లీకేజీలను అరికట్టి సక్రమంగా నీటి సరఫరా చేయకపోతే జీడబ్ల్యూఎంసీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

సంగెం జడ్పీహెచ్ఎస్ జూనియర్ అసిస్టెంట్ మృతి

రవీందర్(ఫైల్)

సంగెం, జూన్ 29: సంగెం జడ్పీహెచ్ఎస్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న నాగుల రవీందర్(52) శనివారం మృతి చెందాడు. ఆయన నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. జిల్లాకేంద్రంలోని ఓ దవాఖానలో చికిత్స పొంది మృతి చెందాడు. ఆయనది ములుగు జిల్లాలోని ఏటూరునాగారం గ్రామం.

సమావేశంలో మాట్లాడుతున్న గాదగోని రవి

'నిర్మాణాత్మక ప్రజా పోరాటాలు చేపట్టాలి'

గిర్మాజీపేట, జూన్ 29: ప్రజలు తమ దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యకర్తలు అండగా నిలిచి నిర్మాణాత్మక పోరాటాలు చేపట్టాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి పిలుపునిచ్చారు. శనివారం ఆయన జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ అధ్యక్షతన ఓంకార్ భవన్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యుల పార్టీ నిర్మాణ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేసే వరకూ నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల కార్యదర్శులు పెద్దారపు రమేశ్, హంసారెడ్డి, ఉమ్మడి జిల్లా నాయకులు గోనె కుమారస్వామి, కుసుంబ బాబూరావు, నాగెల్లి కొమురయ్య, నీల రవీందర్, కర్ర రాజిరెడ్డి, వంగల రాగసుధ, సావిత్రి, కన్నం వెంకన్న, జగదీశ్వర్, మల్లికార్జున్, సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

వర్ధన్నపేట, జూన్ 29: ఉప్పరపల్లికి చెందిన చెలుకలపల్లి బుచ్చమ్మ (58) అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్‌గౌడ్, జిల్లా నాయకులు పోశాల వెంకన్న, నాంపెల్లి యాదగిరి, రాజు, అనిల్, మధుకర్ ఉన్నారు.

పేకాట స్థావరంపై దాడి

పర్వతగిరి, జూన్ 29: మండలకేంద్రంలోని కొమ్మరాజు ఉప్పలయ్య ఇంట్లో కొందరు పేక ఆడుతున్నారనే సమాచారం మేరకు ఎస్సై వెంకన్న సిబ్బందితో కలిసి శనివారం రాత్రి దాడులు నిర్వహించారు. పేక ఆడుతున్న కొమ్మరాజు ఉప్పలయ్య, బాసాని క్రాంతి, ఓర్సు శ్రీకాంత్, పుల్లూరి రాజు, చెన్నూరి కుమారస్వామిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి, రూ. 7,180 నగదు, నాలుగు మొబైళ్లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు.

సీఎం పర్యటనలో మీడియాకు నో పర్మిషన్

గీసుగొండ, జూన్ 29: సీఎం రేవంత్‌రెడ్డి టెక్స్‌టైల్ పార్కు పర్యటనలో శనివారం మీడియా ప్రతినిధులకు చేదు అనుభవం ఎదురైంది. మీడియా ప్రతినిధులకు వరంగల్ డీపీఆర్వో పాసులు జారీ చేశారు. ముఖ్యమంత్రి కిటెక్స్ పరిశ్రమలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ పాటు అధికారులతో సమీక్షించేందుకు లోనికి వెళ్లారు. అయితే, పోలీసులు మాత్రం మీడియా ప్రతినిధులను గేటు వద్దే ఆపివేశారు.

ట్రాక్‌మెన్ల సమస్యలు పరిష్కరించాలి

సికింద్రాబాద్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రటరీ

కాజీపేట, జూన్ 29 : రైల్వే ఇంజినీరింగ్ విభాగంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రైల్వే ట్రాక్‌మెన్ల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సికింద్రాబాద్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రటరీ పిల్లలమర్రి రవీందర్ డిమాండ్ చేశారు. కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని ఏడీఈఎస్ కార్యాలయంలో శుక్రవారం రైల్వే మజ్దూర్ యూనియన్ ఇంజినీరింగ్ బ్రాంచ్ సెక్రటరీ రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై రవీందర్ యూనియన్ నేతలతో ఏడీఈఎన్ రామకృష్ణ రాజును కలిసి ట్రాక్‌మెన్ల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.